ఈనెల 20న పైడితల్లి అమ్మవారి దేవర మహోత్సవం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్యదైవం శ్రీ పైడితల్లి అమ్మవారి దేవర మహోత్సవం, ఊరేగింపు ఈనెల 20న వనంగుడి నిర్వహిస్తున్నట్లు పైడితల్లి ఆలయ ప్రధాన అర్చకులు బంటుపల్లి వెంకటరావు, దేవస్థానం ఇఓ డివివి ప్రసాదరావు తెలిపారు. అంతకుముందు ఆలయంలో అమ్మవారి ప్రతిమలను ఇఓతలయారులకు అందజేసారు.వాటిని ఆలయంలో పూజించి డప్పువాద్యాలనడుమ అమ్మవారి సమక్షంలో చాటింపు చేసారు.ఈసందర్భంగా ఇఓ, ప్రసాదరావు, అర్చకులు వెంకటరావులు మాట్లాడుతూ ఈనెల 20న వనంగుడి లో సాయంత్రం నాలుగు గంటలకు వనంగుడి లో అమ్మవారికి స్నపనం,అలంకరణలుచేసి ప్రత్యేక రథంపై ఊరేగింపుగా కొత్తపేట,చదురుకుచేర్చి ఆరోజు రాత్రిమేళతాళాలతో చదురుగుడికి అమ్మవారిని తీసుకు వస్తారని అక్కడ అమ్మవారు ఉయ్యాల కంబాల ఉత్సవంవరకు భక్తులకు దర్శనం ఇస్తారని తెలిపారు. కార్యక్రమంలోఅర్చకులు,తలయారులు, దేవస్థానం సీనియర్ సహాయకులు ఏడుకొండలు, శ్రీ నివాసరాజు, వేదపండితులు పాల్గొన్నారు.

ఓటు హక్కును ఉపయోగించుకున్న ఎస్పీ ఎం దీపిక

విశాలాంధ్ర- విజయనగరం టౌన్ : జిల్లా ఎస్పీ ఎం.దీపిక, ఐపిఎస్ మే 13న విజయనగరం పట్టణం తోటపాలెం ఎం.ఎస్.ఎన్. కళాశాలలోని పోలింగు కేంద్రంలో సామాన్య ఓటర్లతోపాటు క్యూ లైనులో నిలబడి, తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రతీ ఒక్కరూ రాజ్యాంగబద్ధమైన తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు.

ఓటు వేసిన విజయనగరం కూటమి అభ్యర్థి అదితి

విశాలాంధ్ర-విజయ నగరం అర్బన్: విజయనగరం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతిరాజు ఉదయాన్నే తమ కుటుంబ సభ్యులతో విజయనగరం సెయింట్ మేరీస్ స్కూల్‌లో తమ అమూల్యమైన ఓటును వినియోగించుకున్నారు.

సీనియర్ ఓటర్ మండా గున్న రాజమ్మ ఓటు

విశాలాంధ్ర -రాజాం: విజయనగరం జిల్లా రాజాం పట్టణానికి చెందిన నియోజకవర్గ సీనియర్ ఓటర్ మండా గున్న రాజమ్మ 104 సంవత్సరాల వృద్ధురాలు ఈరోజు సారధి రోడ్డు గర్ల్స్ హైస్కూల్లో ఓటు హక్కుని వినియోగించుకున్నారు. కుమారుడు మండా నాగేశ్వరరావు, మనవడు మండా శ్రీధర్, ముని మనవరాలు అందరూ కలిసి ఒకేసారి ఓటు వినియోగించుకోవడం విశేషం. గున్న రాజమ్మకు నియోజకవర్గ సీనియర్ ఓటరుగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో ఆమెను సన్మానించారు.

ఓటు హక్కు వినియోగించుకున్న అప్పల నరసయ్య

విశాలాంధ్ర- గజపతినగరం: గజపతి నగరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో గల పోలింగ్ కేంద్రంలో సోమవారం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బొత్స అప్పల నరసయ్య తన కుటుంబ సభ్యులతో కలసి ఓటు హక్కును వినియోగించుకున్నారు భార్య దేవి అనురాధ కుమారుడు సాయి గురునాయుడు కుమార్తె యామిని సింధు ఓటుహక్కు వినియోగించుకున్నారు రాజ్యాంగం కల్పించిన ఆయుధం ఓటు అని ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు

గజపతినగరంలో ఓటు వేసిన కరణం శివరామకృష్ణ

విశాలాంధ్ర- గజపతి నగరం : గజపతినగరం మండల కేంద్రంలో గజపతినగరం టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ తన ఓటు హక్కును సోమవారం వినియోగించు కున్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు విలువ తెలుసుకొని వినియోగించి ప్రజాస్వామ్య వ్యవస్థను బలపరచాలని కోరారు అలాగే కుల మత ప్రాంత లింగ జాతి భాష అనే భేదం లేకుండా దేశంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన పౌరులు అందరికీ భారత రాజ్యాంగం ఆర్టికల్ 326 ద్వారా ఓటు హక్కు వినియో గించుకోవాలని అన్నారు.

నెల్లిమర్లలో 69.49 శాతం పోలింగ్ నమోదు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్ల నియోజకవర్గంలో సోమవారం నిర్వహించిన సాధారణ ఎన్నికలలో 69.49 శాతం పోలింగ్ నమోదైంది. చెదురుమదురు సంఘటనలు మినహా ఎన్నిక ప్రశాంతంగా జరిగింది. నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి జరజాపుపేట, రూరల్ మండలం కొండగుంపాం, పూతికపేటలో వైసిపి, కూటమి శ్రేణుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. నియోజకవర్గ ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఉదయం నుంచే బారులుతీరారు.

ఓటు వేయడానికి వెళ్ళి వృద్ధిరాలు మృతి

నెల్లిమర్ల మండలం తంగుడిబిల్లి గ్రామంలో సోమవారం ఓటువేయడానికి వెళ్లి వృద్ధిరాలు మృతి చెందింది. పాలూరు పెంటమ్మ (65) సోమవారం ఉదయం ఓటువేయడానికి వెళ్లింది. లోబీపీతో కళ్లు తిరిగి పడిపోయింది. స్థానికులు వెంటనే 108కి సమాచారం అందించారు. అప్పటికే మృతిచెందినట్లు 108 సిబ్బంది ధృవీకరించారు.

ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షించిన కలెక్టర్ నాగలక్ష్మి

ఓటుహక్కును వినియోగించుకున్న ప్రముఖులు

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలో ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. షెడ్యూల్ ప్రకారం సోమవారం ఉదయం 7 గంటలకు జిల్లా వ్యాప్తంగా పోలింగ్ ప్రక్రియ ప్రారంభమయ్యింది. అక్కడక్కడా ఈవిఎంల్లో స్వల్ప అవాంతరాలు తలెత్తగా, వెంటనే అధికారులు స్పందించి సరిచేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 1847 పోలింగ్ కేంద్రాల్లో తొలుత పోలింగ్ మందకొడిగా ప్రారంభమైనప్పటికీ, ఆ తరువాత పుంజుకుంది. ఉదయం 7 గంటలకే పోలింగ్ కేంద్రాలవద్ద ఓటర్లు బారులు తీరి ఉన్నారు. జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి ఆదేశాల మేరకు ఉదయం 5.30 గంటలకే చాలా పోలింగ్ కేంద్రాల్లో మాక్ పోలింగ్ ప్రక్రియ పూర్తి చేశారు. ఎండను దృష్టిలో ఉంచుకొని అన్ని పోలింగ్ కేంద్రాల్లో నీడ కోసం టెంట్లు వేశారు. త్రాగునీరు, మరుగుదొడ్లు, వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. పలు చోట్ల అంగన్ వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో చిన్నపిల్లల సంరక్షణా కేంద్రాలను ఏర్పాటు చేశారు. వృద్దులు, విభిన్న ప్రతిభావంతుల కోసం వీల్ ఛైర్లు అందుబాటులో ఉంచారు. పోలింగ్ కేంద్రాల్లోకి చేరుకోవడానికి ర్యాంపులు కూడా ఉండటంతో దివ్యాంగులకు ఎక్కడా ఎటువంటి ఇబ్బందీ కలగలేదు. అంధులకోసం అభ్యర్థుల జాబితాలను బ్రెయిలీ లిపిలో పోలింగ్ కేంద్రాలవద్ద అందుబాటులో ఉంచారు. జిల్లాలోని మొత్తం 11 మోడల్ పోలింగ్ కేంద్రాల్లో మరిన్ని అదనపు హంగులు ఏర్పాటు చేశారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నాగలక్ష్మి కలెక్టరేట్‌లోని ఎన్నికల కంట్రోల్ రూము నుంచి పోలింగ్ ప్రక్రియను రోజంతా పర్యవేక్షించారు. ఆమె ఉదయం 4.30 గంటలకే కంట్రోల్ రూమ్ చేరుకున్నారు. అప్పటినుంచి వెబ్ కాస్టింగ్ ద్వారా, ఆర్ఓ ల ద్వారా పోలింగ్ బూత్‌ల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వచ్చారు. అవసరమైన ఆదేశాలను జారీ చేసి పోలింగ్ సిబ్బందిని ముందుకు నడిపించారు. ఉదయం 5.45 గంటలకల్లా మాక్ పోల్ పూర్తి చేసేవిధంగా పోలింగ్ సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఈవిఎంల్లో సమస్యలు తలెత్తిన చోట, వెంటనే సంబంధిత అధికారులను హెచ్చరించి, వాటిని సరిచేసి, పోలింగ్ కొనసాగే విధంగా చర్యలు తీసుకున్నారు. సమస్యాత్మక ప్రాంతాలపై మరింత దృష్టి సారించారు. ఎక్కడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అధికార యంత్రాంగాన్నికలెక్టర్ నడిపించారు.

విస్తృతంగా పర్యటించిన ఎన్నికల పరిశీలకులు

ఎన్నికల సాధారణ పరిశీలకులు హనీష్ చాబ్రా, తలాత్ పర్వేజ్ ఇక్బాల్ రోహెల్లా సోమవారం జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించారు. పోలింగ్ తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. మైక్రో అబ్జర్వర్ల ద్వారా పోలింగ్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. పోలీసు పరిశీలకులు సచింద్ర పటేల్, జిల్లా వ్యయ పరిశీలకులు ప్రభాకర్ ప్రకాష్ రంజన్, ఆనంద్ కుమార్, ఆకాష్ దీప్ కూడా జిల్లాలో పర్యటించి, పోలింగ్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. జిల్లాలో పలువురు ప్రముఖులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి స్థానిక కణపాకవద్దనున్న పోలింగ్ కేంద్రంలో తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఆమె స్వయంగా క్యూలైన్లో వేచిఉండి, తమ వంతు వచ్చాక ఓటు వేశారు. అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ కూడా ఇదే పోలింగ్ కేంద్రంలో తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. జిల్లా ఎస్‌పి దీపిక తోటపాలెంలోని పోలింగ్ కేంద్రంలో ఓటువేశారు. విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ, మాజీ ఎంపి బొత్స ఝాన్సీలక్ష్మి కుటుంబ సమేతంగా, ఎంఆర్ కళాశాలలో తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మాజీ కేంద్రమంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు తన కుటుంబ సభ్యులతో కలిసి కంటోన్మెంటు సెయింట్ మేరీస్ పాఠశాలలో ఓటుహక్కు వినియోగించుకున్నారు. జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు చీపురుపల్లి బాలికల గురుకుల పాఠశాలలో ఓటు వేశారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి జొన్నగుడ్డి పాఠశాలలో ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఎంపి బెల్లాన చంద్రశేఖర్ కుటుంబ సమేతంగా చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.

2024 సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: రాష్ట్ర ప్రజలంతా మరోసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపారన్న అభిప్రాయపడుతున్నట్లు డిప్యూటీ స్పీకర్, నియోజకవర్గ వైసిపి అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ఈరోజు 31వ డివిజన్లోని జొన్నగుడ్డి పాఠశాలలో ఆయన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కోలగట్ల సతీమణి రమణి, కుమార్తె శ్రావణి కూడా ఆయనతోపాటు ఓటు వేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని అన్నారు. ప్రజలు ఉదయం నుండి క్యూ లైన్ లో నిలబడి ఓపికగా ఓటు వేశారని వారందరికీ ధన్య వాదాలు తెలిపారు. తాను పరిశీలించే సమయానికి కొంత మందకుడిగా ఓటింగ్ జరగడానికి ఎండ తీవ్రత ఓ కారణంగా చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ ఫలాలు, ఇచ్చిన మాటకు కట్టుబడి మాట తప్పకుండా ప్రతి హామీని నెరవేరుస్తారన్న నమ్మకం ప్రజల్లో ఉందన్నారు. అయితే చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలు ఎవరు విశ్వసించలేదన్నది తన అభిప్రాయం అని అన్నారు. తాము నిరంతరం ప్రజాసేవలోనే ఉంటామని ప్రజలకు అందుబాటులోనే ఉంటామని మరోసారి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ ఎన్ని లక్ష్మణరావు, 27వ డివిజన్ కార్పొరేటర్ దుప్పాడ సునీత తదితరులు పాల్గొన్నారు.

ఆరోపణలు దౌర్భాగ్యం : బొత్స

విశాలాంధ్ర- విజయనగరం: విజయనగరం పట్టణం లోని మహారాజ కళాశాలలో మంత్రి బొత్స సత్య నారాయణ కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆయనతో పాటు సతీమణి ఝాన్సీలక్ష్మీ ఓటు వేశారు.బొత్స ఓటు వేయాల్సిన పోలింగ్ బూత్ లో ఇవిఎం కొంతసేపు మొరాయించింది. తరువాత పోలింగ్ కేంద్రానికి వచ్చిన బొత్స ఓటు వేశారు.ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ తనపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయడం దౌర్భాగ్యమని వ్యాఖ్యానించారు. లాండ్ టైటిలింగ్ విషయంలో కూడా అలాగే ప్రచారం సాగించారు.బొత్స ఝాన్సీలక్ష్మి మాట్లాడుతూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మంగలవీధిలో పురపాలక పాఠశాలలో ఓటు హక్కు వినియోగించుకున్న స్వతంత్ర అభ్యర్థి మీసాల గీత

ఎంపీ అభ్యర్థి భరత్, ఎమ్మెల్యే అభ్యర్థులు కడుబండి, కోళ్ల పోలింగ్ కేంద్రాలు సందర్శన



ఎస్.కోట జూనియర్ కళాశాలలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శిస్తున్న ఎంపీ అభ్యర్థి శ్రీభరత్



ఎస్.కోట చింతబడి పోలింగ్ కేంద్రాన్ని సందర్శిస్తున్న వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: సార్వత్రిక ఎన్నికల ఓటింగ్ నేపథ్యంలో ఎస్.కోట, మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను కూటమి ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్, ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలితకుమారి, వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు, స్వతంత్ర అభ్యర్థి వారాది చిరంజీవి తదితరులు పోలింగ్ కేంద్రాలను ఓటింగ్ సరళిని సోమవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లోని అధికారులను అభ్యర్థులు అప్పటి వరకు జరిగిన పోలింగ్ శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలితకుమారి ఓటింగ్ సరళిని బట్టి ఎస్.కోట మండలంలో మెజార్టీ వస్తోందంటూ ఎవరికి వారు ధీమా వ్యక్తం చేశారు. ఇదిలావుండగా టీడీపీ, వైఎస్సార్సీపీ శ్రేణులు పోలింగ్ కేంద్రాలకు ఓటర్లను ఆటోల్లో తరలించడంతో పాటు పలు బూత్ లకు వెళ్లే దారిలో అభ్యర్థుల తరపున పోటాపోటీగా ప్రచారం చేపట్టారు.

ఎన్నికలను బహిష్కరించిన బలబద్రపురం గ్రామస్తులు

కనీస సదుపాయాలకూ నోచుకోలేదని ఆగ్రహం

విశాలాంధ్ర-దత్తిరాజేరు : మండలంలోని. సోమవారం జరిగిన అసెంబ్లీ ఎన్నికలను. భోజరాజపురం గ్రామస్తులు. బహిష్కరించారు. గ్రామాన్ని కనీసం అధికారులు గానీ ప్రజా ప్రతినిధులను గాని. అనేకులనుంచి పట్టించుకోవడంలేదని. మౌలిక సదుపా యాలు కల్పించడం లేదని. ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా వారిలో చలనం లేదని. అందువలనే ఈ ఎన్నికలను బహిష్కరిస్తున్నామని గ్రామస్తులు ఆరోపించారు. ఎన్నికలు ముందస్తుగానే జిల్లా కలెక్టర్కు డిఆర్ఓ కు ఆర్డిఓకు తమ గ్రామ సమస్యను వివరించామని. అయినా వారి నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం వలన మేము. ఎన్నికలను బహిష్కరించడం జరిగిందని గ్రామ పెద్దలు. సారిపల్లి చంద్రయ్య, బోను రాము బోను పైడితల్లి కే సచ్చారావు, మీసాల అప్పలనాయుడు తెల్ల సీతయ్య. కొండ్రు. పైడితల్లి. ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా. తమ సమస్యలు. వారికి పట్టలేదని. ఆందోళన వ్యక్తం చేశారు. తమ సమస్యలు ఇలాగే ఉంటే భవిష్యత్తులో పోరాటం సాగిస్తామని. వారి హెచ్చరిస్తున్నారు. గ్రామంలో. సిసి రోడ్లు కానీ మరుగుదొడ్లు. కాలువలో. గ్రామానికి వెళ్లే దారిలో కల్వర్టు నిర్మించాల్సి ఉందని. మంచినీటి సదుపాయం కూడా లేదని. వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు మండల స్థాయి అధికారులు వచ్చిన. తాము లొంగలేదని. కనీసం మా గ్రామంలో. పోలింగ్ సెంటర్ కూడా ఇప్పటికీ ఏర్పాటు చేయలేదని. వారు ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మా గ్రామాన్ని. గుర్తించి పంచాయతీగా ఏర్పాటుచేసి. మౌలిక సదుపాయాలు కల్పించే వరకు మా పోరాటం కొనసాగుతుందని వారి హెచ్చరించారు. అంతవరకు మా గ్రామానికి అధికారులు కానీ ప్రజా ప్రతినిధులుగానే రానివ్వమని. వారు హెచ్చరిస్తున్నారు.

అలజంగి, పక్కిగ్రామాల్లో ఘర్షణ మధ్య ఓటింగ్

పక్కి గ్రామంలో టిడిపి ఏజెంట్ పై దాడులు

డీఎస్పీ ఆద్వర్యంలో పోలీసు బందోబస్తు

విశాలాంధ్ర-బొబ్బిలి : వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి వెంకట చిన్న అప్పల నాయుడు తన గ్రామం లో ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. కూటమి ఎమ్మెల్యే శంబంగి బేబినాయన పట్టణం గాంధీ బొమ్మ జంక్షన్ వద్ద తాండ్రపాపారాయ ప్రభుత్వ స్కూల్ లో ఓటు హక్కును వినియోగించుకున్నారు.టిడిపి మాజీ మంత్రి సుజయకృష్ణ రంగారావు, రామ్ నాయన లు కూడా ఓటు హక్కు ను వినియోగించుకున్నారు. అనంతరం ఓటింగ్ సరళిని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన పట్టణం సిబిఎం హై స్కూల్ లో మూడు పోలింగ్ కేంద్రాల్లో పరిశీలన చేశారు. మండలం లో దిబ్బ గుడి వలస లో ఈవీఎం మెరాయించింది. పట్టణం లో మల్లమ్మ పేట భూత్ నెంబర్ 35 లో ఈవీఎం మెరాయించింది. మండలం అలజంగి గ్రామంలో ఇరుపక్షాల నేతలు స్వల్ప ఘర్షణ చోటు చేసుకుంది.మాజీ మంత్రి సుజయకృష్ణ రంగారావు అలజంగి గ్రామం చేరుకున్నారు. విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడటంతో ఓటర్లు రాత్రి 8 గంటలు వరకు ఓటు వేయడానికి లైన్‌లో ఉండి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.జగనాదపురం గ్రామంలో మహిళలు తోపులాట జరిగింది.మహిళకు తీవ్ర గాయాల య్యాయి. వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి స్వగ్రామం పక్కిలో పోలింగ్ ముగిసిన సమయం లో టిడిపి పార్టీ బూత్ ఏజెంట్ ను వెంటపడి దాడికి పాల్పడిన సంఘటన పై తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలోగ్రామంలో ఏక్కడ ఎటు వంటి ఘటనలు పునరావృతం కాకుండా భారీగా పోలీసుల మోహరింపు చేసారు

ప్రశాంతం గా సాగిన పోలింగ్



విశాలాంధ్ర-తెర్లాం: మండలం లో ప్రశాంతం గా సాగిన ఎన్నికల పోలింగ్. సోమవారం జరిగిన పోలింగ్‌లో మధ్యాహ్నం 1:00 గంటకు 50%కొనసాగి సాయింత్రం పోలింగ్ ముగిసే సమయానికి 60.78 ఓటర్లు నమోదు చేసుకున్నట్లు మండలం లో ఎన్నికల అధికారి తహశీల్దార్ బి.రాజేశ్వరి ఇచ్చిన సమాచారం.అక్కడక్కడ పోలింగ్ కంద్రాల్లో చిన్న చిన్న అవాంతరాలు పెరుమాలి కేంద్రం లో ఉదయాన్నే 2 గంటల సేపు ఓటు వేసిన ఈ వి ఎం లు మురాయించాయి. మండలం లో ఓటర్లు ఓటు వినియోగించేటప్పుడు ఓటర్లు మధ్య చిన్న చిన్న అవాంతరాలు తప్ప ప్రశాంతం గా ముగిసిన పోలింగ్ అని పోలింగ్ అధికారులు తెలిపారు.

జామి లో ప్రశాంతంగా పోలింగ్

-పలుచోట్ల ఏవీఎంల మొరాయింపు -వెంటనే తేరుకున్న అధికారులు

విశాలాంధ్ర-జామి: మండలంలో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా సోమవారం ముగిసాయి. మండలంలో ఎస్.కోట నియోజకవర్గానికి సంబంధించి 13 పంచాయతీలలో, గజపతినగరం సంబంధించి 12 పంచాయతీలలో సాధారణ ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికలకు సంబంధించి అన్ని బూత్ లలో పకడ్బందీ ఏర్పాట్లను చేశారు. ఉదయం అనుకున్న విధంగా ఏడు గంటలకే పోలింగ్ ప్రారంభమైంది. మధ్యలో జాగరం, లొట్లపల్లి, జామి గ్రామాలలో కొన్ని పోలింగ్ బూత్ లలో ఈవిఎం లు మొరాయించాయి. వెంటనే అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేశారు. జామిలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన 264 పోలింగ్ బూత్ లో మధ్యాహ్నం భోజనం కోసం సిబ్బంది దాదాపు 15 నిమిషాలు నిలిపివేశారు. తగిన పోలీసు సిబ్బంది లేకపోవడంతో ఎన్నికల సిబ్బంది తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో అటు అధికారులు, ఇటు రాజకీయ నాయకులు ఊపిరి పీల్చుకున్నారు.

మొదటిసారి ఓటు వేసేందుకు యువత ఆసక్తి..

ఈ ఏడాది ఎన్నికలలో తమ మొదటి ఓటు హక్కును వినియోగించు కునేందుకు యువత ఆసక్తి చూపించారు. దూర ప్రాంతాలలో ఉద్యోగాలు చేస్తున్న, ఉన్నత విద్యలు అభ్యసిస్తున్న వారంతా ఎన్నో వ్యయ, ప్రయాసలకు ఓర్చి స్వగ్రామాలకు చేరుకున్నారు. సోమవారం జరిగిన పోలింగ్లో తమ ఓటు హక్కును వినియోగించుకొని ఆనందం పొందారు. జామి గ్రామానికి చెందిన ఎన్. సూర్యకళ బెంగళూరులో ఓ సాఫ్ట్వేర్ కంపెనీలో పనిచేస్తున్నారు. గత ఏడాది తనకి ఓటు హక్కు రావడంతో వినియోగించుకునే అవకాశం ఇప్పుడు వచ్చిందని, ఎట్టి పరిస్థితులను ఓటు వినియోగించు కుంటానని నిర్ణయించుకొని స్వగ్రామానికి వచ్చి ఓటింగ్లో పాల్గొన్నారు. యువత ఓటింగ్ను చూసి అధికారులు సైతం ఆశ్చర్యపోతున్నారు.

ఓటు హక్కును వినియోగించుకున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుంకర సతీష్ కుమార్



విశాలాంధ్ర-విజయనగరం రూరల్ సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలలో విజయనగరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుంకర సతీష్ కుమార్ తన ఓటును వినియోగించుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండను సైతం లెక్కచేయకుండా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి రావడం శుభ పరిణామం అన్నారు. ఈ ఎన్నికల్లో యువత తమ ఓటు హక్కును వినియోగించుకోవడం అభినందనీయమన్నారు

చీపురుపల్లి లో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

విశాలాంధ్ర -చీపురుపల్లి: మండలంలో 142 బూత్ నంబర్లో ఓటు హక్కు వినియోగించుకున్న జడ్పీ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు చీపురుపల్లి లో 144 పోలింగ్ బూత్ నందు ఓటు హక్కు వినియో గించుకున్న తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున చీపురుపల్లి ప్రభుత్వ బాలురు ఉన్నత పాఠశాల నందు ఓటు హక్కు విని యోగించుకున్న విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ వైఎస్ఆర్సిపి అభ్యర్థి బొత్స విజయనగరంలోనూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కిమిడి ఎచ్చెర్ల లోను ఓటుహక్కు వినియోగించుకున్నారు. చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో సోమవారం సార్వత్రిక ఎన్నికలు ప్రసాదంగా ప్రారంభమై ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం ఏడు గంటలకి ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ప్రభుత్వ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు పోలింగ్ బూత్ నంబర్ 104 లో ఈవీఎంలు అరగంట ఆలస్యంగా ప్రారంభం కావడంతో పోలింగ్ ఆలస్యంగా మొదలైంది. మండలంలో మిగిలిన అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ సజావుగాని ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం అయింది. తెల్లవారుజామున విజయనగరం ఎంపీ బెల్లానా చంద్రశేఖర్ తన కుటుంబ సభ్యులు అంతా కలిసి ఓటు హక్కును ప్రభుత్వ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల నందు వినియోగించుకున్నారు.. విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు తన ఓటు హక్కును ఉపయోగిం చుకున్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఆ పార్టీ స్టార్ క్యాంపైనర్ కిమిడి నాగార్జున బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు తన ఓటును సద్వినియోగం చేసుకున్నారు. చీపురుపల్లి అసెంబ్లీకి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేయుచున్న బస సత్యనారాయణ తన ఓటు హక్కును విజయనగరంలోనూ, కోటమే అభ్యర్థిగా పోటీ చేయుచున్న కిమిడి కళా వెంకట్రావు ఎచ్చెర్లలోను తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. చీపురుపల్లి నియోజకవర్గంలో ఉదయం 9 గంటల సమయానికి 12 శాతం, ఉదయం 10 గంటల సమయానికి 24 శాతం ఓటింగ్ నమోదు అయినట్లు ఆర్వో తెలిపారు. చీపురుపల్లి నియోజకవర్గం లో మధ్యాహ్నం ఒంటిగంట సమయానికి 43.65% ఓటింగ్ నమోదు అయినట్లు ఆర్వో బి శాంతి తెలిపారు. చీపురుపల్లి పోలింగ్ కేంద్రాల వద్ద అధిక సంఖ్యలో మహిళలు తమ ఓటు హక్కును వినియోగించు కున్నందుకు బాలుదు తీరారు. తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వచ్చిన వాటర్ లకు ఎన్నికల అధికారులు తగు, ఏర్పాట్లను చేశారు. చీపురుపల్లి నియోజకవర్గం అసెంబ్లీకి పోటీచేయుచున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తెలుగుదేశం కూటమి అభ్యర్థులు ఇరువురు కి ఈ నియోజకవర్గంలో ఓటు లేకపోవడం విశేషం, అసెంబ్లీ అభ్యర్థులుగా బరిలో ఉన్న ప్రధాన పార్టీల అభ్యర్థులు ఇరువురికి పక్క నియోజకవర్గాల్లో ఓటు హక్కు నమోదు కావడంతో వారు ఆయా నియోజకవర్గాల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.. చీపురుపల్లి లో ఎన్నికల ప్రక్రియను జరుగుతున్న విధానాన్ని జిల్లా ఎస్పీ దీపిక పరిశీలించారు... నియోజకవర్గ పరిధిలో ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా డీఎస్పీ చక్రవర్తి సిఐ షణ్ముఖరావు ఆధ్వర్యంలో భారీభద్రత ఏర్పాట్లను నిర్వహిం చారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయిన అనంతరం చీపురుపల్లి నియోజకవర్గంలో శాతము ఓటింగు జరిగినట్లు ఎన్నికల అధికారి బి శాంతి తెలిపారు. చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 2.05854 ఓట్లు కు గాను శాతం ఓట్లు పోలైనట్లు ఆర్వో తెలిపారు.

ఎస్.కోట వచ్చి పోలింగ్ సరళి తెలుసుకున్న మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: రాష్ట్ర విద్యాశాఖ మాజీమంత్రి బొత్స సత్యనారాయణ సోమవారం మధ్యాహ్నం విచ్చేశారు. విశాఖ ఎంపీగా వైఎస్సార్సీపీ తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న తన భార్య ఝాన్సీ లక్ష్మి తరఫున పోలింగ్ సరళిని తెలుసుకునేందుకు కొప్పుల వెలమ సంఘ రాష్ట్ర చైర్మన్ నెక్కల నాయుడుబాబుతో కలిసి ఎస్.కోట విచ్చేశారు. స్థానిక నాయకులు బుగత వెంకటేశ్వరరావు, వాకాడ రాంబాబు, షేక్ రెహ్మాన్ తదితరులు బొత్స సత్యనారాయణను కలిసి పోలింగ్ సరళిని వివరించారు.

ఎస్‌కోట నియోజకవర్గంలో 77.78 శాతం ఓట్ల పోలింగ్

- భారీ వర్షంతో పలు కేంద్రాల్లో రాత్రి వరకు కొనసాగిన పోలింగ్
- పూర్తిగా పోలింగ్ ముగిసిన అనంతరమే ఓట్ల శాతం వెల్లడి
- సార్వత్రిక ఎన్నికల ఓటింగ్ కి పోటెత్తిన ఓటర్లు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : సార్వత్రిక ఎన్నికల ఓటింగ్ కి ఓటర్లు పోటెత్తారు. సోమవారం ఉదయం 7గంటలకు ఓటింగ్ ప్రారంభమయ్యే సమయానికే వంద లాదిగా ఓటర్లు తరలివచ్చి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇక 2019 ఎన్నికల్లో నియోజకవర్గ పరిధిలో 85.58శాతం ఓట్లు పోలవ్వగా 2024నేటి ఎన్నికల్లో సుమారు 89శాతానికి (పోస్టల్ బ్యాలెట్ తో కలిపి) ఓట్లు పోలవుతాయని అధికారులు అంచనాగా చెబుతున్నారు. ఎస్.కోట నియోజకవర్గంలో 6గంటల తర్వాత 77.78శాతం ఓట్లు పోలయ్యాయని రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణ తెలిపారు. అన్ని కేంద్రాల్లో ఓటింగ్ పూర్తిగా ముగిసిన అనంతరమే ఓట్ల శాతం వెల్లడించగలమని రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణ వ్యాఖ్యానించారు. ఇక సాయంత్రం 6గంటల సమయానికి సుమారు 26 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఓటు వేసేందుకు ఉండటం, ఇక ఇదే సమయానికి ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురవడం..విద్యుత్ నిలిచిపోవడంతో పోలింగ్ కేంద్రాల్లో చీకట్లు అలుముకున్నాయని, అయితే వర్షం తగ్గి విద్యుత్ సరఫరా పునరుద్ధరణ జరగడంతో 26 కేంద్రాల్లో ఓటింగ్ కొనసాగుతోందని రిటర్నింగ్ అధికారి పి.మురళీకృష్ణ తెలిపారు.

- రాత్రి వరకు పోలింగ్ కొనసాగిన కేంద్రాలివే..

ఎస్.కోట నియోజకవర్గంలోని సాయంత్రం 6గంటల తర్వాత తెన్నుబొడ్డవర, ఎస్.కోట చింతబడిలో ఉన్న 22, 23 పోలింగ్ కేంద్రాలు, కొత్తూరు, మల్లిపూడి, వెంకటరమణపేట, తిమిడి, ఎస్.కోట తలారి, జాగరం, సోంపురం-79, గుడివాడ-83, రామభద్రపురం అగ్రహారం-249, చందులూరు-142, నర్సంపేట-166, కృష్ణారాయుడుపేట-110, రేగ-164, వీరభద్రపురం-189, 190, కంటకాపల్లి-174, అప్పన్నదొరపాలెం-181, మంగళపాలెం, చింతలపాలెం, ఎస్.కోట సీతంపేట-33, 34 పోలింగ్ కేంద్రాలలో రాత్రి వరకు ఓటింగ్ కొనసాగిందని రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణ వెల్లడించారు.

- మొరాయించిన ఈవీఎంలు, వీవీ ప్యాట్స్..

విశాఖ పార్లమెంట్ నియోజకవర్గంలోని 5, 8, 34, 113, 131, 160, 269 పోలింగ్ కేంద్రాల్లో మొరాయించిన వీవీ ప్యాట్స్ ను మార్పు చేసారు. అలాగే 34 పోలింగ్ కేంద్రంలో మొత్తం సెట్స్ ను మార్చారు. ఇక అసెంబ్లీకి సంబంధించి 76,156, 235, 238 పోలింగ్ కేంద్రాల్లో మరమ్మతులకు గురైన వీవీ ప్యాట్స్ ను బెల్ ఇంజినీరింగ్ సిబ్బందితో బాగుచేయించి ఓట్ల పోలింగ్ కొనసాగించినట్టు రిటర్నింగ్ అధికారి పి.మురళీకృష్ణ తెలియజేసారు. మొత్తానికి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్.కోట అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటింగ్ ప్రశాంతంగా ముగిసినట్టు రిటర్నింగ్ అధికారి పి.మురళీకృష్ణ వివరించారు. అలాగే పోలింగ్ ముగిసిన కేంద్రాలు నుంచి ఈవీఎంలతో నేరుగా పోలింగ్ సిబ్బంది విజయనగరం జిల్లా కేంద్రంలోని లెండి ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రానికి వెళ్లి అప్పగిస్తారని రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణ స్పష్టం చేశా

ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే అభ్యర్థులు..

విశాలాంధ్ర-శృంగవరపుకోట: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా శృంగవరపుకోట నియోజకవర్గం నుండి వైఎస్సార్సీపీ, ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న కడుబండి శ్రీనివాసరావు, కోళ్ల లలితకుమారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. లక్కవరపు కోట మండలం, ఖాసాపేటలోని పోలింగ్ బూత్ నంబర్ 126 కోళ్ల లలిత కుమారి కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకోగా కొత్తవలసలోని పోలింగ్ బూత్ నంబర్ 212 లో కడుబండి శ్రీనివాసరావు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కును దుర్వినియోగం చేయరాదని, ప్రతి ఒక్కరూ ఓటును వేసి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అరకొర సౌకర్యాల మధ్య బారులు తీరిన ఓటర్లు

ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

విశాలాంధ్ర-మెరకముడదాం: కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘం సార్వత్రిక ఎన్నికలను ఎంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు,సకల సౌకర్యాలతో నిర్వహిస్తున్నట్లు చేసిన ప్రకటనలకు పోలింగ్ కేంద్రాల వద్ద ఉన్న పరిస్థితులకు పొంతన లేకుండా పోయింది. ఈ మండలంలో 46 వేల పైచిలుక వాటర్లకు గాను 64 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ పోలింగ్ సమయంలో అధికారుల వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపించింది. కొన్ని కేంద్రాల వద్ద పూర్తిస్థాయిలో టెంట్ లు లేక ఓటర్లు ఎండలోనే నిల్చునే సంఘటనలు ఉన్నాయి . వికలాంగులను పోలింగ్ కేంద్రం లోపలికి తీసుకెళ్లేందుకు సరైన సౌకర్యము లేక మీరు ఇబ్బంది పడ్డారు. అలాగే కొన్ని కేంద్రాలలో ఈవీఎంలు మొరాయించడం కనిపించింది. గర్భాం వంటి మేజర్ పంచాయతీలలో పోలీస్ సిబ్బంది కొరతతో వాటర్ మధ్య తోపులాట జరిగింది. ఉదయం 11 గంటల వరకు నీటి సౌకర్యం కల్పించిన అధికారులు మధ్యాహ్న సమయానికి పూర్తిస్థాయిలో తాగునీటిని అందించలేకపోయారు. ఏది ఏమైనప్పటికీ ఉదయం ఆరు గంటల నుండే వాటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఆయా కేంద్రాల ముందు బారులు తీరారు. 11గంటలు సమయానికి 35 తాత ఓటింగ్ నమోదు కాగా ఎండ తీవ్రత ఎక్కువ కావడంతో ఓటింగ్ మందకొడిగా సాగింది. సాయంత్రం 6 గంటలకు మండలంలో 78 శాతం ఓటింగ్ నమోదైంది.

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎస్పీ దీపిక

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లా ఎస్పీ ఎం.దీపిక, ఐపిఎస్ గారు మే 13న విజయనగరం నియోజక వర్గ పరిధిలోని లంకాపట్నం పోలింగ్ కేంద్రంను సందర్శించి, సార్వత్రిక ఎన్నికల్లో ఎటువంటి అల్లర్లు జరగకుండా చూడాలని, ఓటర్లను క్యూ లైన్లలో పంపాలని, ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే సమాచారాన్ని మొబైల్ ఫోర్స్ లకు అందించాలని, పోలింగు పూర్తయిన తరువాత సురక్షితంగా ఈవీఎం లు ఇతర పోలింగు మెటీరియల్‌ను సురక్షితంగా స్ట్రాంగ్ రూమ్స్ ఎస్కార్ట్ గా వెళ్లాలని భద్రత సిబ్బందిని ఆదేశించి, భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారుజిల్లా ఎస్పీ వెంట ఎస్బి సిఐ కే.కే.వి.విజయనాథ్, ఎస్సై ఐ.దుర్గా ప్రసాద్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

ఓటు వినియోగించుకోవడానికి వచ్చిన తల్లుల పిల్లలకు సేవలు అందిస్తున్న అంగన్వాడి కార్యకర్తలు

విశాలాంధ్ర-లక్కవరపుకోట: సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరూ ఓటు వినియోగించుకోవాలని ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది, ఈ సందర్భంగా ఓటు వినియోగించు కొన్ని విధంగా వృద్ధులు, అంగవైకల్యం కలిగిన వారు, చిన్నపిల్లలతో వచ్చిన బాలింతలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది అందులో భాగంగా మండలంలోని రేగా పోలింగ్ స్టేషన్ పరిధిలో ఇదే పంచాయతీ లో మూడు అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి అందులో కార్యకర్తలు సోమవారం పని దినంగా అంగన్వాడీ కేంద్రం నిర్వహణలో ఉన్న రేగ అంగన్వాడి కేంద్ర పెనుగంటి వరలక్ష్మి, పెదరెడ్లపాలెం గ్రామానికి చెందిన నూక రత్నం, నీలకంఠపురం గ్రామానికి చెందిన దుంగ అప్పలకొండ, హెల్పర్లు వరలక్ష్మి, బోడి లక్ష్మి వంటి కార్యకర్తలు సుమారుగా సున్నా నుంచి మూడు మూడు నుంచి ఐదు సంవత్సరాల మధ్య కల చిన్నపిల్లలకు తల్లులు ఓటు వినియోగించుకొని వచ్చేవరకు అంగన్వాడీ సిబ్బంది ఈ చిన్న పిల్లలకు సేవలు అందించారు మండలంలో ఏ ఒక్క గ్రామంలో కూడా ఏ రకమైనటువంటి సౌకర్యం ప్రభుత్వ అధికారులు కల్పించలేదు ఈ ఒక్క గ్రామంలోనే ఈ రకమైనటువంటి సౌకర్యం కల్పించినందుకు గ్రామస్తులు సంతోషం వెలిబచ్చారు.

సార్వత్రిక ఎన్నికలలో యువ ఓటర్లు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సోమవారం జరిగిన 2024 సార్వత్రిక ఎన్నికలలో యువత ఓటింగ్ శాతం పెరిగిందనే చెప్పవచ్చు. ఈసారి స్థానికంగా ఉన్నవాళ్లే కాకుండా ఇతర ప్రాంతాలలో ఉన్న వారు కూడా పోలింగ్ కోసం వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవడం విశేషం. విజయనగరంలోని 31 డివిజన్లో తొలిసారి తమ ఓటు హక్కును వినియోగించుకున్న యువత. హైదరా బాద్, కాకినాడ, పూణే నుండి వచ్చి మరీ తమ ఓటు హక్కు వినియోగించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని యువతీ యువకులు అంటున్నారు.

ఓట్లు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు విచ్చేసిన వృద్ధులు, వికలాంగులు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓట్లు వేసేందుకు కుటుంబీకులు, సహాయకులతో వృద్ధులు, వికలాంగులు పోలింగ్ కేంద్రాలకు సోమవారం తరలివచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కును వినియోగించుకోకుండా ఏ ఒక్కరూ ఉండిపోకూడదని, కదిలే స్థితిలో ఉన్న ఎవరైనా ఓటు వేసేందుకు రావాలని సూచించారు. కాగా రాష్ట్రంలో జరిగిన అనేక ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్నామని విచ్చేసిన వికలాంగ, వృద్ధ ఓటర్లు తెలిపారు.

పోలింగ్ కేంద్రాల వద్ద విస్తృత ఏర్పాట్లు

ఇక పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎండ తగలకుండా షామియానాలు వేయడంతో పాటు మంచినీరు వంటి ఏర్పాట్లతో పాటు ఇళ్లకు ఓటర్ల స్లిప్పులు పంపిణీ కాని వారికి సైతం అధికారులు స్లిప్పులను అందించే ఏర్పాట్లు కూడా చేశారు.

ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు.

విశాలాంధ్ర-గంట్యాడ : గంట్యాడ మండలంలో ప్రశాంతంగా సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సోమవారం జరిగింది ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై నది ముందుగా ఎన్నికల పోలింగ్ సిబ్బంది ఏజెంట్లు ఆధ్వర్యంలో మాక్ పోలింగ్ నిర్వహించి అనంతరం పోలింగ్ ప్రారంభించారు కొటారుపల్లి పోలింగ్ కేంద్రంలో ఒక ఈవీఎం టెక్నికల్ ప్రాబ్లం వలన గంట ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైనదిగంట్యాడ పోలింగ్ కేంద్రంలో గజపతినగరం నియోజకవర్గ కూటమి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు మాజీ ఎమ్మెల్యే కే ఏ నాయుడు తమ కుటుంబ సభ్యులతో ఓటు హక్కును వినియోగించుకున్నారు మండలంలో అన్ని గ్రామాలలో చిన్న చిన్న సంఘటనలు తప్ప ప్రశాంత వాతావరణంలొ పోలింగ్ జరిగింది సాయంత్రం 7:00 గంటలుఅయినా కొన్ని గ్రామాలలో ఇంకా పోలింగ్ జరుగుతుందిఎండ వేడికి గురు కాకుండా టెంట్లను ఏర్పాటు చేశారు పోలీస్ బలగాలను మోహరించి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు..

ఓటు హక్కును వినియోగించుకున్న పార్లమెంట్ అభ్యర్థి బొబ్బిలి శ్రీను

విశాలాంధ్ర విజయనగరం రూరల్: సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలలో విజయనగరం పార్లమెంట్ అభ్యర్థి బొబ్బిలి శ్రీను తన కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికల్లో ఎంతోమంది యువత ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగిందన్నారు. విజయనగరం జిల్లా మార్పుకు తనకు సహకరించాలని కోరారు. సోమవారం ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ ఓటు హక్కును ఉపయోగించుకోనందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు

ప్రభుత్వ జూనియర్ కళాశాల పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు, పోలీసులకు వాగ్వాదం

ఓటు వేసేందుకు వచ్చిన వారిని తోసేస్తారా : ఓటర్లు

ఓటు వేసేసిన వారిని వెళ్లిపోవాలని చెబితే మాపై తిరగబడ్డారు : సీఐ మురళీరావు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 28, 29, 30 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం 10.45 గంటలకు స్థానిక సీఐ మురళీరావు, పోలీసు సిబ్బంది వచ్చి పోలింగ్ కేంద్రాల ఆవరణలో ఉన్న చెట్ల కింద కూర్చున్న వారిని బయటకు వెళ్లి పోవాలని హెచ్చరించారు. మాటవినకుండా మాట్లాడుతున్న వారిని సీఐ, పోలీసులు బయటకు పంపే ప్రయత్నం చేశారు. ఇదే సమయంలో ఓటు వేసి వస్తూ కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న టీచర్ సరిపల్లి ప్రసాద్‌ను, ఇతరులను బయటకు వెళ్ళాలంటూ సీఐ, పోలీసులు పంపే క్రమంలో వివాదం నెలకొంది. ఓటు వేసి వస్తున్నామని.. తమకు చెప్పకుండా నెట్టేయడం, కొట్టడం ఏమిటని టీచర్ ప్రసాద్, ఆయన భార్యతో పాటు పలువురు ఓటర్లు పోలీసులపై తిరగబడ్డారు. మరికొందరు ఓటు వేసేందుకు వచ్చామని, ఎందుకు బయటకు నెట్టేస్తున్నారని సీఐతో వాగ్వాదానికి దిగారు. కాగా ఇది ఎస్.కోట అంటూ తిరగబడి చేయి చూపిన ఒక వ్యక్తిని పోలీసులు స్టేషన్ కు తరలించారు. ఈ విషయంపై సీఐ మురళీరావు మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఓటు వేసే వారే ఉండాలని, ఓటు వేసి అక్కడే గుమిగూడి ఉన్న వారిని బయటకు వెళ్లాలని చెప్పినా ..ఇంకా తమ మాట వినకుండా తమపై తిరగబడిన వారిని బయటకు నెట్టేయమా అని స్పష్టం చేశారు. ఎన్నికల విధుల్లో ఉన్న పోలీసులపై తిరగబడటం, తిట్టడం..కొట్టేలా దూసుకురావడం వంటివి చట్టాన్ని అతిక్రమిం చడమే అని సీఐ మురళీరావు అన్నారు. ఇదిలా వుండగా ఇప్పటి వరకు పోలీసులు ఎవరిపైనా ఎటువంటి కేసులు నమోదు చేయలేదని తెలుస్తోంది.

జిల్లా లో 75 శాతానికి పైగా పోలింగ్

విశాలాంధ్ర-విజయనగరం: విజయనగరం పార్లమెంట్ పరిధిలోరాత్రి 8గంటల సమయానికి 75.95 శాతం ఓటింగ్ పోలైంది. 1562921మంది ఓటర్లకు గాను 1183117మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 6 గంటల సమయానికి 73.21శాతం ఓట్లు పోలవ్వగా ,జిల్లా లోని నియోజక వర్గాల పరిధిలో 73.02 శాతం ఓట్లు పోలయ్యాయి. ఉదయం 7గంటల నుంచే గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్లు బారులు తీరారు. పట్టణ ప్రాంతాల్లో మాత్రం అటువంటి పరిస్థితి కనిపించలేదు. ఉదయం 5.30గంటలకు మాక్ పోలింగ్ తో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. 7గంటలక పోలింగ్ ప్రారంభమయ్యే సమయానికి చాలా చోట్ల ఇవిఎం లు మొరాయించాయి.తరువాత. ఎన్నికల సిబ్బంది పరిస్థితి చక్కదిద్దడంతో ఓటింగ్ ప్రక్రియ ముందుకు సాగింది.జిల్లా లో ఉదయం 9గంటలకు 10.28 శాతం పోలింగ్ నమోదైంది.పట్టణ ప్రాంతాల్లో మందకొడిగా ఓటింగ్ ప్రారంభమైనా గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్లు ఉత్సాహంగానే ఓటు వేసేందుకు క్యూ లైన్లలో బారులు తీరారు.

ఉదయం 9గంటలకు: రాజాం నియోజక వర్గంలో 9.44 శాతం,చీపురుపల్లి లో 9.16 ,బొబ్బిలి లో 9.59, గజపతినగరం లో 7.37,విజయనగరం లో 8.25 నెల్లిమర్ల లో 87.51 ,ఎస్ కోటలో 10.26 శాతం ఓటింగ్ జరిగింది.

ఉదయం 11గంటలకు: విజయనగరం పార్లమెంట్ పరిధిలో ఉదయం 11గంటలకు. 22.72శాతం పోలింగ్ జరిగింది.రాజాం నియోజక వర్గంలో 25.08 శాతం,చీపురుపల్లి లో 26.93 బొబ్బిలి లో 25.28 గజపతినగరం లో 19.57 శాతం,విజయనగరం లో 22.38 శాతం,నెల్లిమర్ల లో 19.37 ,ఎస్ కోటలో 25.79 శాతం ఓటింగ్ జరిగింది.

మధ్యాహ్నం 1గంటకు పోలింగ్ శాతం : బొబ్బిలి నియోజక వర్గంలో 41.75 చీపురుపల్లి 43.70,,గజపతినగరం 42.21,నెల్లిమర్ల 37.47, ,రాజాం 42.41 ,ఎస్ కోట.37.62 ,విజయనగరం 38.65 శాతం పోలింగ్ జరిగింది.

విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గంలో 1562921ఓట్లుండగా మధ్యాహ్నం 1గంటకు 39.56 శాతం ఓట్లు అంటే 556736 ఓట్లు నమోదయ్యాయి.

3 గంటలకు : విజయనగరం పార్లమెంట్ పరిధిలో 51.75 శాతం ఓట్లు పోలయ్యాయి.నియోజక వర్గాల పరిధిలో బొబ్బిలి నియోజక వర్గంలో 57.73,చీపురుపల్లి 59.37, గజపతి నగరం 56.38,నెల్లిమర్ల 50.52,రాజాం 56.28,,ఎస్ కోట 57.24విజయనగరం 44.40శాతం ఓట్లు పోలయ్యాయి.

4 గంటలకు: విజయనగరం పార్లమెంట్ పరిధిలో 59.86 శాతం ఓట్లు పోలయ్యాయి. జిల్లా లో నియోజక వర్గాల పరిధిలో బొబ్బిలి నియోజక వర్గంలో 60.78 ,చీపురుపల్లి 62.85,గజపతి నగరం 63.47 ,నెల్లిమర్ల 57.04,, రాజాం 56.28, ఎస్ కోట 60.64, విజయనగరం 54.24 శాతం ఓట్లు పోలయ్యాయి.

విజయనగరం పార్లమెంట్ పరిధిలో పోలింగ్ 60.13శాతం ఓట్లు

5 గంటలకు : విజయనగరం పార్లమెంట్ పరిధిలో శాతం ఓట్లు పోలయ్యాయి. జిల్లా లో నియోజక వర్గాల పరిధిలో బొబ్బిలి నియోజక వర్గంలో 71.46,చీపురుపల్లి73.80,గజపతి నగరం 74.16 ,నెల్లిమర్ల 69.49, రాజాం 69.12, ఎస్ కోట 73.71, విజయనగరం 65.61, శాతం ఓట్లు పోలయ్యాయి. విజయనగరం పార్లమెంట్ పరిధిలో65.63 శాతం ఓట్లు పోలయ్యాయి.జిల్లా లో నియోజక వర్గాలలో. 70.87 శాతం ఓట్లు పోలయ్యాయి.

6 గంటలకు: విజయనగరం పార్లమెంట్ పరిధిలో 73.21 శాతం ఓట్లు పోలయ్యాయి.నియోజక వర్గాల పరిధిలో బొబ్బిలినియోజక వర్గంలో 73.41 చీపురుపల్లి 76.58, గజపతినగరం 76.06, నెల్లిమర్ల 73.26, ,రాజాం 70.97, ఎస్ కోట 74.85, విజయనగరం 66.06, శాతం ఓట్లు పోలయ్యాయి. విజయనగరం పార్లమెంట్ పరిధిలో 73.21 శాతం ఓట్లు పోలయ్యాయి.విజయనగరం జిల్లా లో 73.02శాతం ఓట్లు పోలయ్యాయి.

8 గంటలకు: విజయనగరం పార్లమెంట్ పరిధిలోరాత్రి 8గంటల సమయానికి 75.95 శాతం ఓటింగ్ పోలైంది. 1562921మందికి గాను 1183117మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లా లో నియోజక వర్గాలకు సంబంధించి రాత్రి 8 గంటలకు బొబ్బిలి నియోజకవర్గంలో 76.86, చీపురుపల్లి 78.45, గజపతి నగరం 79.96, ,నెల్లిమర్ల 76.45, ,రాజాం 73.45, ఎస్ కోట 78.67, విజయనగరం 69.41 పోలింగ్ జరిగింది.



ముగిసిన సార్వత్రిక సంబరం : పోలింగ్ ప్రశాంతం



విశాలాంధ్ర-భోగాపురం : సార్వత్రిక సంబరంలో ఓటు వేసేందుకు ఓటర్లు పోటెత్తారు.మండలంలో ఉదయం 6 గంటల నుంచి ఓటు వేసేందుకు ఓటర్లు ఉత్సాహం చూపించారు. కూటమి అభ్యర్థి లోకం మాదవి గాబువానిపేట పోలింగ్ కేంద్రం వద్ద ఓటు వేశారు. సరైన పోలీస్ బందోబస్తు లేక పోలింగ్ కేంద్రాల వద్ద తోపులాటలు జరిగాయి. చాలా కేంద్రాల వద్ద ఒకే ఒక్క పోలీసు ఉండడం వలన ఒక్కసారిగా వచ్చిన ఓటర్లను నియంత్రించలేకపోయారు. చాలా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఇబ్బంది పడ్డారు. సమస్యాత్మక గ్రామమైన కంచెను పోలింగ్ కేంద్రం వద్ద ఓటువేయడానికి వచ్చిన ఓటర్లను నియంత్రిచడానికి ఇన్స్పెక్టర్ రవికుమార్, పోలీస్ సిబ్బంది చాలా కష్టపడాల్సి వచ్చింది. అప్పన్నపేట పోలింగ్ కేంద్రం వద్ద ఉదయం 3 గంటలపాటు ఇ వి ఎం లు మొరాయించి పోలింగ్ ఆగిపోయిపోయాయి. భోగాపురం బూత్ నెంబర్ 224 లో 3 గంటలపాటు ఏవిఎం లు మొరాయించాయి. ఈ రెండు కేంద్రాల వద్ద 6 గంటలు దాటినా తరువాత కూడా పోలియింగ్ కొనసాగింది. మధ్యాన్నం 12 గంటల సమయంలో ఏ.రావివలస పోలింగ్ కేంద్రం వద్ద పోలింగ్ సరిగ్గా జరగటం లేదని జనసేన నాయకులు ఆరోపించారు.దీంతో ఆ కేంద్రానికి కూటమి అభ్యర్థి లోకం మాదవి కార్యకర్తలతో వచ్చారు. దీంతో అక్కడ స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. అనంతరం తాసిల్దార్ శ్యాంప్రసాద్‌ఉ,ప తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎస్ ఐ సూర్య కుమారి సిబ్బందితో అక్కడకు వచ్చి సమీక్షించి పరిస్థితిని చక్కదిద్దారు. ఇన్స్పెక్టర్ ఎ.రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.చెదురు మదురు సంఘటనలు తప్పితే పోలింగ్ ప్రశాంతంగానే జరిగింది.తమకు ఇచ్చిన ఆహారం బాగాలేదని ఎన్నికల సిబ్బంది ఆరోపించారు.

ఓటు హక్కు వినియోగించుకున్న రాజాం నియోజకవర్గ అభ్యర్థులు

రాజాం నియోజకవర్గం చెందిన వైసీపీ అభ్యర్థి తలే రాజేష్ తన సతీమణి మాధవిలత తో ఓటు హక్కును వినియోగించుకుంటున్న దృశ్యం

తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కొండ్రు మురళీమోహన్ సారధి రోడ్ లో గర్ల్స్ హైస్కూల్ వద్ద ఉన్న పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

దోలపేట హైస్కూల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కంబాల రాజు వర్ధన తన ఓటు హక్కును వినియోగించుకుంటున్న దృశ్యం

జనసేన పార్టీ రెబల్ అభ్యర్థి ఎన్ని రోజు బుచ్చంపేట గ్రామంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.



జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థి కుప్పిలి చైతన్యకుమార్ ఆముదాలవలస అంబకండి గ్రామం లో ఓటు హక్కును వినియోగించుకున్న దృశ్యం

రామభద్రపురంలో ప్రశాంతంగా పోలింగ్

విశాలాంధ్ర-రామభద్రపురం : 20 నిమిషాల ఆలస్యంగా కొన్ని బూత్‌లలో ప్రారంభంఅయ్యాయి. కొండకేంగువ, తారాపురం, మిర్తి వలసకోటశిర్లంలో స్వల్ప ఘర్షణలు.కొట్టక్కి, రామభద్ర పురం, ఆరికతోటలో రాత్రి 8గంటల వరకు కొనసాగిన పోలింగ్. ప్రశాంతంగా జరిగింది. మండలంలోని 22 గ్రామపంచాయతీలలో44 పోలింగ్ బూత్ లో సోమవారం ప్రశాంతంగా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ ఉదయం 7గం ప్రారంభించాల్సి ఉండగా. కొన్నిబూతులలో 20 నిమిషాలు ఆలస్యంగా ప్రారంభ మైంది. కొండ కేంగువలో 139 బూత్ వివి పేడ్ గంటన్నర మొరా యించింది. అక్కడ ఉన్న పీవో వివి పెడ్ మాత్రంతో 9 గంటల తర్వాత పోలింగ్ ప్రారంభించారు. ఉదయం 7 నుంచి ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. చిన్నచిన్న ఘర్షణలు మినహా మండలం మొత్తం పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. బొబ్బిలి డిఎస్పి శ్రీనివాసరావు, సీఐ తిరుమలరావు, ఎస్సై జ్ఞాన ప్రసాద్ మండలంలో అన్ని పోలింగ్ కేంద్రాలు తిరుగుతూ శాంతిభద్రతలను అదుపు చేశారు.

ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

మనుగడ లో ఓటు వేసిన మాజీ ఎమ్మెల్యే తెంటు

విశాలాంధ్ర-బాడంగి: మండలంలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా సోమవారం జరిగాయి.చిన్న, చిన్న సంఘటన మినహా అన్ని గ్రామాల్లో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కున్నారు. కొన్ని గ్రామాల్లో ఇవిఎం లు మొరయించడంతో ఓటర్లు ఇబ్బందులకు గురయ్యారు. ఫలితంగా ముగడ, వీరసారం, గొల్లాది, కోడురు లో ఆరు గంటల తరువాత ఓటర్లు ఓటు హక్కు కోసం నిలిచి ఉన్నారు.మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు మగడ లో తమ ఓటును వేసారు.జడ్పీటీసీ రామారావు బాడంగిలొ ఓటు వేసారు.భీమవరం,పూడి వలస,పిన్నవలస, తోపాటు పలు గ్రామాల్లో 80 శాతం పైగా ఓటింగ్ జరిగింది.ఎటువంటి అవంచనీయమైన సంఘటన జారకుండా ప్రశాంతంగా ముగిశాయి.

ఎస్పీ పోలింగ్ కేంద్రం సందర్శన

విశాలాంధ్ర-భోగాపురం : జిల్లా ఎస్పీ ఎం.దీపిక మండలంలో అప్పన్న పేట పోలింగ్ కేంద్రాన్ని సోమవారం సందర్శించారు. సార్వత్రిక ఎన్నికల్లో పోలింగు పూర్తయిన తరువాత ఈ వి ఎం లను, ఇతర పోలింగు మెటీరియల్ ను సురక్షితంగా స్ట్రాంగ్ రూమ్స్ ఎస్కార్ట్ గా తీసుకొని వెళ్లాలని భద్రత సిబ్బందిని ఆదేశించారు. అలాగే భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు. జిల్లా ఎస్పీ వెంట ఎస్బి సిఐ కే.కే.వి.విజయనాథ్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.